**KP – System**

**Differences among Cuspal Sub lord and Planet Sub lord**

***by Prof. C.Sambasiva Rao*** **, Astro Counselor,**
**www.astrocounselor.com, Hyderabad-74**
**Associate Member, American Federation of Astrologers,USA**

***************************************

# కె.పి లో - సబ్ లార్డ్ గురించి (Sub Lord)

## భావా సబ్ లార్డ్ (Bhava Sub lord)

కె.పి లో ఇది చాలా ప్రధానాంశము. సూత్రము చిన్నదే - కాని ఒక జాతక విస్లేషణలో తగు జాగ్రత్త కావాలి. మొదలుగా తెలుసుకొనవలసినది.

(1) భావా సబ్ లార్డ్ - భావ ఫలితాలు జాతకుడు పొందునా / లేదా తెలుపును.

- భావా సబ్ లార్డ్ భావానికి అనుకూలమైన భావాలతో సంబంధమున్నచో – ఆభావ ఫలితాలను జాతకుడు పొందును.
- ప్రతికూల భావాలతో సంబంధమున్నచో పొందలేడు.
- దీనినె కె.పి పరి భాషలో "ఈవెంట్ ప్రామిసెడ్ " / "ఈవెంట్ నాట్ ప్రామిసెడ్ " అని వాడతారు.

**<u>ఉదాహరణకు:</u>**

(1) వివాహనికి - అనుకూల భావాలు 2,7,11 - ప్రతికూల భావాలు 4,6,10 అని తెలిసినదే. 7వ భావము వివాకఫలితాలను తెలుపునుగదా-

(2) అట్టి 7వ భావ స్ఫుట సబ్ లార్డ్ కు 2/7/11 భావాలతో సంబంధమున్నచో జాతకునికి "ఈవెంట్ ప్రామిసెడ్ " - అనగా వివాహయొగము ఉంది.

(3) కాని 7వ భావ స్ఫుట సబ్ లార్డ్ కు 4/6/10 భావాలతో సంబంధమున్నచో "ఈవెంట్ నాట్ ప్రామిసెడ్ " - వివాహయొగము లేదు.

(4) రెండు రకాల భావాలకు - అనగా 2/7/11 గ్రూపులోని - 4/6/10 గ్రూపులోని భావాలతో సంబంధమున్నచో వైవాహిక జీవితములో ఇబ్బందులు అని తెలియును.

(5) భావ ఫాలితాలను ఆ భావానికి బలమైన సిగ్నిఫికేటర్స్ యొక్క దశా-భుక్తి కాలాలలో జాతకుడు పొందును.

*************

Cond.,

# గ్రహము యొక్క సబ్ లార్డ్ (Planet Sub lord)

<u>గ్రహముయొక్క **సబ్ లార్డ్** ద్వారా తెలియునది యేమనగా ఆ గ్రాహము యొక్క దశ-భుక్తి కాలాలలో వచ్చు ఫలితాలు జాతకునికి మంచిదా / కాదా అని.</u>

**<u>ఉదహరణకు-</u>** గురువు - సైన్ లార్డ్ - కుజుడు - స్టార్ లార్డ్ శుక్రుడు - సబ్ లార్డ్ రవి అనుకొందాము.

- గురుని దశా - భుక్తీ కాలాలలో జాతకుడు పొందు ఫలితాలు - మంచివా / కాదా అన్న విషయము సబ్ లార్డ్ అయిన రవి కి ఉన్న భావ సంబంధాలతో ఉండును.
- ఇచ్చట రవి కి - యెన్నో భావాలతో సంబంధము వచ్చును. వాటిలో -అనుకూల భావాలున్నచో మంచి ఫలితాలు - ప్రతికూల భావాలున్నచో చెడ్డ ఫలితాలు జాతకుడు పొందును.
- వివాహానికి అనుకూల భావాలైన 2,7,11 తో సబ్ లార్డ్ అయిన రవి కి సంబంధమున్న చో గురుని దశా - భుక్తీ కాలాలలో మంచిఫలితాలు వచ్చును. ఆ రవికి ప్రతికూల భావలైన 4,6,10 కి సంబంధమున్నచో గురుని దశా - భుక్తీ కాలాలలో చెడ్డ ఫలితాలు వచ్చును. రెండిటి కీ - అనగా - 2,7,11 గ్రూపులోను మరియు 4,6,10 గ్రూపులోను సంబంధమున్నచో మిశ్రమ ఫలితాలు.

**గమనికలు-**

(1) గ్రహముయొక్క సబ్ లార్డ్ నకు ప్రతికూల భావాలతో సంబంధమున్నచో - (భావా సబ్ లార్డ్ నకు ప్రతికూలభావాలతో సంబనంధమున్నా / లెకున్ననూ) భావఫలితాలు చెడ్డవిగా ఉండును-

(2) భావా సబ్ లార్డ్ నకు ప్రతికూల భావాలతో సంబంధమున్నచో - ( గ్రహముయొక్క సబ్ లార్డ్నకు ప్రతికూలభావాలతో సంబనంధమున్నా/లెకున్ననూ ) భావఫలితాలు చెడ్డవిగా ఉండును-

(3) మొత్తముగా చెప్పాలంటె- భావా సబ్ లార్డ్ కూను - గ్రహసబ్ లార్డ్ నకూను – అనగా -

- ✓ రెంటికీ నీ అనుకూల భావాలతో సంబంధమున్నచో - చాలా మంచి ఫలితాలు –
- ✓ రెంటికీనీ ప్రతికూల భావాలతో సంబంధమున్నచో - చాలా చెడ్డ ఫలితాలు –
- ✓ రెంటికినీ - రేండు గ్రూపులకు సంబంధమున్నచో - మిశ్రమ ఫలితాలు.
- ✓ రెంటిలో గ్రహసబ్ లార్డ్ కు అనుకూలభావాలతోను - భావా సబ్ లార్డ్ కు ప్రతికూల భావాలతోనూ సంబంధమున్నచో -మిశ్రమఫలితాలలో యెక్కువ శుభ ఫలితాలు.
- ✓ రెంటిలో - గ్రహసబ్ లార్డ్ కు ప్రతికూల భావాలతోనూ - భావా సబ్ లార్డ్ కు అనుకూలభావాలతోను సంబంధమున్నచో - మిశ్రమఫలితాలలో యెక్కువ చెడ్డ ఫలితాలు.
- ✓ ఇందులో గ్రహించవలసినది - గ్రహసబ్ లార్డ్ కు అధిక ప్రధాన్యము ఉండుట.